ఇండియన్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్ అలహాబాద్ ALLAHABAD

ఎస్ఆర్ నగర్ బ్రాంచ్
ఎస్ఆర్ నగర్, హైదరాబాద్

అనుబంధం-IV-A [రూల్ 8(6)కు నిబంధన చూడండి]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన / ఛార్జ్ చేయబడిన ఇండియన్ బ్యాంక్, ఎస్.ఆర్.నగర్ శాఖ, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే **నిర్మాణాత్మక(భౌతిక)** స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి దిగువ వారి నుండి ఇండియన్ బ్యాంక్, ఎస్.ఆర్.నగర్ శాఖ, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి (08.06.2025 నాటికి) **రూ.3,01,88,779/- (మూడు కోట్ల ఒక లక్ష ఎనభై ఎనిమిది వేల ఏడు వందల డబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే)**లను రాబట్టుకోనుటకు **26.06.2025**న ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన'' విక్రయించబడుతుందని ఇందుమూలంగా సాధారణ ప్రజలకు మరియు రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ప్రత్యేకించి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. **1.మెసర్స్ ఫొర్టిట్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్** (రుణగ్రహీత) ఇ.నం.6-3-658, ఫ్లాట్ నం.403, కాన్‌కోర్డ్ అపార్ట్‌మెంట్స్, సోమాజిగూడ, హైదరాబాద్-500082. **2. పోచమి రెడ్డి సుదర్శన్ రెడ్డి, (డైరెక్టర్/హామీదారు/తనఖాదారు)** ఫ్లాట్ నం.402, సాయి వైష్ణవి నిలయం, భాగ్యనగర్ కాలనీ, ఫేజ్-2, ప్రతిమ హాస్పిటల్ దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **3.గరికిపాటి తరుణ్ తేజ్ (డైరెక్టర్/హామీదారు)** తండ్రి గరికిపాటి రాఘవేంద్ర రావు ఫ్లాట్ నం.202, డోర్ నం.2-22-1/181/102, మైత్రి అపార్ట్‌మెంట్స్, భాగ్యనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **4. గరికిపాటి రాజ్యలక్ష్మి (తనఖాదారు/హామీదారు)** భర్త గరికిపాటి రాఘవేంద్ర రావు, ఫ్లాట్ నం.202, డోర్ నం.2-22-1/181/102, మైత్రి అపార్ట్‌మెంట్స్, భాగ్యనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **5.గరికిపాటి రాఘవేంద్ర రావు (తనఖాదారు/హామీదారు)** తండ్రి గరికిపాటి శివరామ కృష్ణయ్య, ఫ్లాట్ నం.202, డోర్ నం.2-22-1/181/102, మైత్రి అపార్ట్‌మెంట్స్, భాగ్యనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072.

వేలం పద్ధతి ద్వారా అమ్మకానికి తీసుకురావాలనుకుంటున్న ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి

ఆస్తి యొక్క సవివరమైన వివరణ: శ్రీమతి రాజ్యలక్ష్మి గరికిపాటి పేరున తెలంగాణ, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా, బాచుపల్లి గ్రామం మరియు బాచుపల్లి మండలం, హిల్ కౌంటీ అని పిలువబడే లేఅవుట్, ఎకరాలు 85 మరియు 36 గుంటల మొత్తం విస్తీర్ణంలో 11.19 గుంటల ఎకరాలకు సర్వే నం.196/P మరియు 4.26 గుంటల ఎకరాలకు సర్వే నం.197/P, Sq.No.194/Pలో భాగంగా ఎకరాలు 0.33 గుంటలు, ఎకరాలు 16 మరియు 38 గుంటలలో విస్తీర్ణం 113చ.గజాల అవిభాజ్య వాటా భూమితో పాటు విస్తీర్ణం సుమారు 120చ.అ.ల ఒక కారు పార్కింగ్ స్థలం మరియు విస్తీర్ణం 2547 చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియా, విస్తీర్ణం 509చ.అ.ల కామన్ ఏరియా మరియు విస్తీర్ణం 2038 చ.అ.ల బిల్టప్ ఏరియాతో కొడాయ్‌గా పిలువబడుతున్న అపార్ట్‌మెంట్ బ్లాక్‌లో 1వ అంతస్తు పై అపార్టుమెంట్ (ఫ్లాట్) నం.272-1B, టైప్-3 గల ఆస్తి యావత్తు. **మొత్తం భూమి యొక్క సరిహద్దులు:** ఉత్తరం: ఇండిపెండెంట్ ఇల్లు, తూర్పు: ప్రైవేట్ ప్రాపర్టీ, దక్షిణం: 24M వెడల్పు రోడ్డు, పడమర: క్లబ్ హౌస్ / ఇండిపెండెంట్ ఇల్లు, **అపార్ట్‌మెంట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్

ఆస్తిపై రుణభారాలు	లేవు
రిజర్వు ధర	రూ.138.00లక్షలు
బయానా మొత్తం	రూ.13.80 లక్షలు
బిడ్ ఇంక్రిమెంటల్ మొత్తం	రూ.20,000/-
ఇ-వేలం తేది మరియు సమయం	26.06.2025న ఉ.10.00గం. నుండి సా.5.00గం. వరకు
ఆస్తి ఐడి నం.	IDIB7008990781B

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ **BAANKNET (https://www.ebkray.in) (PSB Alliance Pvt. Ltd.)** చూడవలసినదిగా సూచించబడుతున్నారు. టెక్నికల్ అసిస్టెన్స్ కొరకు 8291220220కు కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు బయానా స్థితి కోసం ఇ-మెయిల్ **support.ebkray@psballiance.com**ను చూడగలరు. ఆస్తి యొక్క ఆస్తి వివరాలు మరియు ఫొటోగ్రాఫ్ మరియు వేలం నియమ నిబంధనల కొరకు **BAANKNET (https://www.ebkray.in) (PSB Alliance Pvt. Ltd.)** దర్శించండి మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కొరకు, PSB Alliance Pvt. Ltd.ను సంప్రదించండి, సంప్రదించవలసిన నం.8291220220. బిడ్డర్లు పైన తెలిపిన ప్రొపర్టీ ఐడి నంబర్ ఉపయోగించవలసినదిగా సూచించబడుతున్నారు. **BAANKNET (https://www.ebkray.in) (PSB Alliance Pvt. Ltd.)**తో వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం శోధించండి.

తేది: 09.06.2025 ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

సంప్రదించవలసిన వ్యక్తులు: 1.వి.ఎస్.జగన్నాథ రావు ఫోన్ నం.720 730 23 67,
2. కె.దేవి, ఫోన్ నం.703 623 88 11

రూ.8 వేల లాభం చూపి.. కోటి కొట్టేశారు..

- సైబర్ వలలో ప్రైవేటు ఉద్యోగి, వైద్యురాలు
- ట్రేడింగ్ పేరుతో రూ. 1.44 కోట్ల టోకరా
- ఛార్జింగ్ స్టేషన్‌పేరిట రూ. 29 లక్షలు బురిడీ

సిటీబ్యూరో, జూన్ 8(నమస్తే తెలంగాణ): ట్రేడింగ్‌లో మంచి లాభాలొస్తాయంటూ నమ్మించి సైబర్‌నేరగాళ్లు ఒక ప్రైవేట్ ఉద్యోగి వద్ద నుంచి రూ. 1.44 కోట్లు కొట్టేశారు. వివరాల్లోకి వెళితే...హుస్నాపూరానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగికి గత నెల 3వ తేదీన సచితారెడ్డి అనే యువతి వాట్సాప్‌లో కాంటాక్టు అయ్యింది. తాను మార్కెట్ యాక్సెస్ కంపెనీలో పనిచేస్తున్నానని, ట్రేడింగ్ చేస్తున్నానని, నా వాలెట్లో భారీగా డబ్బు ఉంది, మీరు ట్రేడింగ్ చేసి డబ్బు సంపాదించుకునేందుకు ఇదే అవకాశమంటూ మాట్లాడింది. నమ్మిన బాధితుడు మొదట రూ. 50 వేలు పెట్టుబడిగా పెట్టాడు. ఒక్క రోజులోనే రూ. 8 వేల లాభం వచ్చింది. ఆ డబ్బును బాధితుడి ఖాతాలోకి డిపాజిట్ చేశారు. నేరగాళ్లు చెప్పినట్లు యాప్‌డౌన్‌లోడ్ చేసి అందులో అకౌంట్ తెరిచాడు, అందులో తనకు ఉన్న వ్యాలెట్‌లో తనకు వచ్చిన రూ. 8 వేల లాభాన్ని తిరిగి పెట్టుబడిగా పెట్టాడు. అయితే అవి విత్‌డ్రా చేసుకునే అవకాశం లేకుండా పోయింది. దీనిపై కస్టమర్ కేర్‌కు ఫోన్ చేస్తే మీరు రూ. 8 వేల డ్రా చేస్తే మీ వ్యాలెట్ డ్యామేజ్ అవుతుందని, ప్రొఫైల్ దెబ్బతిట్టుందంటూ భయపెట్టించారు. మీ వ్యాలెట్‌లో ఎంత డబ్బు ఉంటే అంతా రుణం పొందే అవకాశాలు ముమ్ముందు వస్తాయని దానిని దృష్టిలో పెట్టుకొని ట్రేడింగ్ చేయాలంటూ సూచనలు చేశారు. మే 6వ తేదీ నుంచి జూన్ 6 వరకు దఫదఫాలుగా రూ. 1,44,20,000 కోట్లు బాధితుడు పెట్టుబడిగా పెట్టాడు. మీకు ఆమెరికా డాలర్లు అప్పుగా ఇప్పిస్తామంటూ నమ్మిస్తూ బాధితుడి ఖాతాలో నకిలీ షేర్లు ట్రాన్స్‌ఫర్ చేసి బాధితుడి వద్ద నుంచి డబ్బు వసూలు చేశారు. అయితే తన డబ్బే వ్యాలెట్‌లో ఉన్నా దానిని విత్ డ్రా చేసుకునే అవకాశం లేకపోవడంతో పాటు ఇంకా పెట్టుబడి పెట్టాలని నేరగాళ్లు కోరుతుండడంతో అనుమానం వచ్చి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఫ్రాంఛైజ్ ఇప్పిస్తామంటూ..

టాటా పవర్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్స్ ఫ్రాంఛైజ్ ఇప్పిస్తామంటూ ఓ డాక్టర్‌కు సైబర్‌నేరగాళ్లు రూ. 29 లక్షలు బురిడీ కొట్టించారు. గడ్డిఅన్నారానికి చెందిన ఓ వైద్యురాలు ఏప్రిల్ రెండో వారంలో ఇంటర్‌నెట్‌లో ఫ్రాంఛైజ్ ఆప్ టాటా పవర్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్ కోసం బ్రౌజింగ్ చేసి ఒక వెబ్‌సైట్‌ను గుర్తించింది. అందులో తన వివరాలు పొందు పరిచింది. రెండు రోజుల వ్యవధిలో తాను టాటా పవర్ ఈవీ ఛార్జింగ్ బిజినెస్ డెవెలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌నంటూ శ్రీవాస్తవ్ పేరుతో బాధితురాలికి ఫోన్ వచ్చింది. తనకు మూడు ఫ్రాంఛైజ్ కావాలంటూ ఆమె కోరింది. అయితే మీ దరఖాస్తును అప్రూవల్ చేశామని, అప్రూవల్ లెట్ బిజినెస్ డెవెపల్‌మెంట్ మేనేజర్ నుంచి మీకు వస్తుందంటూ సూచించారు. అప్రూవల్ లెటర్ బాధితురాలికి అందగానే ఫ్రాంఛైజ్ అమౌంట్ ఒక్కో దానికి రూ. 2.5 లక్షలు చెల్లించాలని ఇవి రిఫండబుల్ అని సూచించారు. దీంతో బాధితురాలు ఆ మొత్తాన్ని చెల్లించడంతో ఈ మెయిల్‌లో అగ్రిమెంట్ పేపర్ పంపించారు. ఆ తరువాత ఈవీ ఛార్జింగ్‌కు సంబంధించిన సామగ్రి, ఇన్సూరెన్స్ కోసం డబ్బులు వసూలు చేశారు. ఆ తరువాత మీకు బ్యాటరీల సామర్థ్యం ఎక్కువగా ఉన్న ఫ్రాంఛైజ్‌కు అనుమతిస్తామంటూ ఇలా రక రకాలుగా బాధితురాలి నుంచి రూ. 29,22, 900 లక్షలు సైబర్‌నేరగాళ్లు దోచేశారు. ఇంకా డబ్బు అడుగుతుండడంతో అనుమానం వచ్చి రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 362 మంది పట్టివేత

సిటీబ్యూరో, జూన్ 8(నమస్తే తెలంగాణ): రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంలో సైబరాబాద్ పోలీసులు శనివారం రాత్రి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలోని 10 హాట్ స్పాట్‌లు సహా ఓఆర్ఆర్ పరిసర ప్రాంతాల్లో భారికేడ్లు ఏర్పాటు చేసి, వాహనాల తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో 362 మంది మందుబాబులు వాహనాలు నడుపుతూ పట్టుపడ్డారు. 260 మంది ద్విచక్రవాహనదారులు, 24 మంది త్రిచక్రవాహనదారులు, 73 మంది నాలుగు చక్రాల వాహనదారులు, ఐదుగురు భారీ వాహనదారులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన నిందితులందరిని న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు పోలీసులు వెల్లడించారు. ఇదిలా ఉండగా మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని, ఈ చర్య వల్ల రోడ్డు ప్రమాదంతో పాటు ఎవరి మృతికైన కారణమైతే భారతీయ న్యాయ సహిత చట్టం 2023, సెక్షన్ 105 ప్రకారం హత్యా నేరం కేసు నమోదు చేయడంతో పాటు 10 ఏండ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశమున్నట్లు పోలీసులు హెచ్చరిస్తున్నారు.

స్కూటీ, లారీ ఢీ.. యువకుడు మృతి

జీడిమెట్ల, జూన్ 8 : స్కూటీని లారీ ఢీకొట్టిన ఘటనలో యువకుడు మృతి చెందగా, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. సుభాష్‌నగర్ పాండు బస్తీకి చెందిన రంగంపేట వినయ్ (18) ఐదేళ్ల బాలుడిగా ఉన్నప్పుడే తండ్రి ప్రసాద్ మృతి చెందాడు. వినయ్ తల్లి మని వినయ్‌తో పాటు అతడి చెల్లిని కష్టపడి చదివిస్తూ పోషిస్తుంది. ఇటీవలే వినయ్ ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేశాడు. 15 రోజుల క్రితం టీజీఐఐసీ కాలనీలోని జేవీసీ పరిశ్రమలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం విష్ణు అనే వ్యక్తితో కలసి ట్యాంక్ బండ్ కు వెళ్దామని స్కూటీపై సాయిబాబానగర్ నుంచి బయలుదేరారు. స్కూటీని వినయ్ నడుపుతుండగా విష్ణు వెనకాల కూర్చున్నారు. వీరిద్దరు జీడిమెట్ల లోని లక్సాయ్ పరిశ్రమ వద్దకు చేరుకోగానే హనుమాన్ టెంపుల్ వద్ద వేగంగా యూటర్న్ తీసుకుంటున్న లారీ వీరు ప్రయాణిస్తున్న స్కూటీని ఢీ కొట్టింది. వినయ్ అక్కడికక్కడే మృతి చెందాడు. విష్ణుకు స్వల్పగాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై అసభ్య ప్రవర్తన..కేసు

వెంగళరావునగర్, జూన్ 8 : ఇంటి బయట స్నేహితురాళ్లతో కలిసి ఆడుకుంటున్న బాలికను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లిన వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఎస్ఆర్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో నివాసం ఉండే రఘు అనే వ్యక్తి పక్కింట్లో ఉండే బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ విషయాన్ని ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించాడు. ఇంటికి వచ్చిన బాలికను తల్లిదండ్రులు ప్రశ్నించగా జరిగిన విషయాన్ని చెప్పింది. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆశ్రయం కల్పిస్తానని లైంగికదాడికి యత్నం

బంజారాహిల్స్:ఒంటరిగా రోడ్డుమీద నిలబడిన యువతిని మాయమాటలతో నమ్మించి గదికి తీసుకువెళ్లడమే కాకుండా లైంగికదాడికి యత్నించిన ఘటన బంజారా హిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మహారాష్ట్రకు చెందిన యువతికి కుటుంబసభ్యులు ఇష్టం లేని పెళ్లి నిర్ణయించారు. ఇంటినుంచి పారిపోయి వచ్చిన యువతి రైల్లోహైదరాబాద్‌కు చేరుకుంది. జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ గుడి బస్‌స్టాప్‌లో ఒంటరిగా నిలబడింది. అదే సమయంలో బైక్ మీద అక్కడకు వచ్చిన గుంటూరు జిల్లా పిడుగురాళ్ల ప్రాంతానికి చెందిన డ్యాన్స్ అసిస్టెంట్ మల్లికార్జున్‌రెడ్డి ఆమెకు మాయమాటలు చెప్పాడు. తాను పని కల్పిస్తానంటూ నమ్మబలికి గదికి తీసుకువెళ్లాడు. అక్కడ భోజనం పెట్టిన తర్వాత లైంగికదాడికి యత్నించాడు. యువతి కేకలు వేయడంతో స్థానికులు అక్కడకు చేరుకుని నిలదీయగా తన భార్య అంటూ నమ్మించే యత్నం చేశాడు. దీంతో స్థానికులు డయల్ 100కు ఫోన్ చేశారు. బాధితురాలి ఫిర్యాదుతో మల్లికార్జున్‌రెడ్డిపై లైంగికదాడి యత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలికతో ప్రేమాయణం.. యువకుడు దారుణ హత్య

మలక్ పేట జూన్ 8: రాజస్థాన్ కు చెందిన బాలిక ప్రేమాయణం విషయంలో ఇరువురి మధ్యన జరిగిన ఘర్షణలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన చాదర్‌ఘట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. అక్బర్ బాగ్ డివిజన్ జడ్జెస్ కాలనీకి చెందిన కుర్దుస్ (30), దబీర్ పురాకు చిన్న ఇర్షాద్‌లతో రాజస్థాన్ కు చెందిన బాలిక ప్రేమాయణం కొనసాగిస్తుంది. ఈ విషయంలో కుర్దుస్, ఇర్షాద్ మధ్య తీవ్ర విభేదాలు నెలకొన్న నేపథ్యంలో బాలిక ఇర్షాద్ కు అండగా నిలిచింది. శనివారం రాత్రి బాలిక విషయంలో కుర్దూస్, ఇర్షాద్ లు గొడవపడగా, కోపోద్రిక్తుడైన ఇర్షాద్, కుర్దుస్ ఛాతిపై కత్తితో బలంగా పొడిచి హత్య చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

నువ్వు నాతో మాట్లాడకుంటే చచ్చిపోతా..

వెంగళరావునగర్, జూన్ 8: నువ్వు నాతో ఫోన్‌లో మాట్లాడకుంటే చచ్చిపోతానని ఇన్‌స్టాలో పరిచయమైన బాలికను ఓ యువకుడు వేధింపులకు గురిచేసిన ఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న బాలిక ఇటీవలే పదో తరగతి పరీక్షలు రాసింది. ఒక సబ్జెక్ట్‌లో ఫెయిల్ కావడంతో ఇంటి వద్దే ఉంటుంది. ఐదు నెలల క్రితం ఇన్‌స్టాగ్రాంలో ప్రభు అనే యువకుడు బాలికను పరిచయం చేసుకున్నాడు. దీంతో తనతో ఫోన్‌లో మాట్లాడకుంటే చనిపోతానని.. ఫోన్ మాట్లాడకుంటే కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి నీ గురించి చెడుగా చెబుతానని వేధించసాగాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు యువకుడిపై ఫోక్సో కేసు నమోదైంది.

అనుమానాస్పద స్థితిలో ఒకరు..

బాలానగర్, జూన్ 8: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నరసింహరాజు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్ పాపయ్య యాదవ్ నగర్ కు చెందిన గడ్డం ప్రకాశ్ రావు (45) ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంటాడు. శనివారం రాత్రి అతడికి వాంతులు కావడంతో స్థానికంగా గల ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. అక్కడి డాక్టర్లు ప్రకాశ్ రావును పరిశీలించి మృతి చెందినట్లుగా తెలిపారు. ఆసుపత్రి వర్గాలు బాలానగర్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నగల కోసం వృద్ధురాలి హత్య

మణికొండ, జూన్ 8: ఓ వృద్ధురాలికి మాయమాటలు చెప్పి బంగారు నగలు దోచుకొని హత్య చేసిన ఘటన నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. నార్సింగ్ మున్సిపాలిటీ ఖానాపూర్‌కు చెందిన రామేశ్వరం బాలమ్మ (72) వృద్ధురాలు ప్రతిరోజు ఉదయం వాకింగ్‌కు వెళ్తుండేది. ఆమె ఇంటి పక్కన అద్దెకుంటున్న అనిత అనే మహిళ ఆమె ఒంటిపై ఉన్న బంగారు నగలపై కన్నేసింది. రెండు రోజుల క్రితం బాలమ్మతో సన్నిహితంగా ఉంటూ తమ సొంతూరు చేవెళ్ల మండలం చనివెల్లిలో కల్లు బాగుంటుందని చెప్పింది. వృద్ధురాలు ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయలుదేరి వెళ్లింది. ఇదే అదునుగా భావించిన అనిత వృద్ధురాలికి పీకలదాకా కల్లు తాగించి ఆమె మెడలోని బంగారు గొలుసు, వెండి ఆభరణాలను దోచుకుని నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి గొంతు కోసి హత్య చేసింది. అనుమానం రాకుండా అనిత అద్దెకు ఉండే ఖానాపూర్‌లోని ఇంటికి వచ్చేసింది. బాలమ్మ కోడలు రామేశ్వరం లక్ష్మి నార్సింగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అనిత పై అనుమానం వచ్చిన పోలీసులు విచారించగా తానే హత్య చేసినట్లు ఒప్పుకుంది. కేసు నమోదు చేసుకుని నిందితురాలని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్‌హరికృష్ణ రెడ్డి తెలిపారు.

పరీక్షలో ఫెయిల్.. విద్యార్థి అదృశ్యం

సంస్కార్ శర్మ

ఖైరతాబాద్, జూన్ 8 : పరీక్షలో ఫెయిలు కావడంతో ఓ విద్యార్థి కనిపించకుండా పోయాడు. ఖైరతాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతలబస్తీకి చెందిన శివ ప్రకాశ్ శర్మ కుమారుడు భజరంగ్ బాల సంస్కార్ శర్మ సోమాజిగూడ లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదివాడు. రెండు సంవత్సరాలుగా ఎకనామిక్స్ పరీక్ష తప్పుతూ వస్తున్నాడు. దీంతో పై చదువుల కోసం ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో చేరాడు. కాగా ఈ నెల 7 అఫ్జల్‌గంజ్‌లోని తన స్నేహితుడిని కలిసి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. కొద్ది సేపటికి తన తండ్రికి ఫోన్ చేసి తాను డిగ్రీలో సైతం ఓ సబ్జెక్టు తప్పానని చెప్పాడు. కాల్ మాట్లాడుతుండగానే కట్ చేశాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన బాల సంస్కార్ శర్మ తిరిగి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడు. బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సామాజిక శాంతి కోసం మీడియా కృషి చేయాలి

మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

సిటీబ్యూరో, జూన్ 8(నమస్తే తెలంగాణ): ప్రపంచ వ్యాప్తంగా అనేక సమస్యలతో అశాంతి ప్రబలుతున్న ప్రస్తుత తరుణంలో సమాజంలో శాంతిని నెలకొల్పే బాధ్యతని మీడియా చేపట్టాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. కుల మతాల పేరిట విడిపోతున్న సమాజాన్ని ఐక్యత, సామరస్యత వైపు నడిపేందుకు మీడియా సంస్థలు, జర్నలిస్టులు అంకితమవ్వాలని ఆయన సూచించారు. బీబీనగర్ సమీపంలోని బ్రహ్మకుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్లో ఆదివారం 'సామాజిక ఐక్యత, శాంతి స్థాపనలో మీడియా పాత్ర' అనే అంశంపై జరిగిన సదస్సు- చర్చ వేదికలో శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆర్థిక అసమానతలు, సామాజిక విభేదాలను తొలగించటంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదన్నారు. ప్రపంచవ్యాప్తంగా బ్రహ్మ కుమారీస్ శాంతి స్థాపన కోసం అంకితభావంతో చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. పాత్రికేయ వృత్తికి సఖ్యత అతి ముఖ్యమని, దీని ద్వారానే జర్నలిస్టులు సమాజంలోవిశ్వసనీయతను పొందుతారని తెలిపారు. ప్రజా ప్రయోజనాలు, సామాజిక సంక్షేమాన్ని పరిరక్షించడానికి పాత్రికేయులు కట్టుబడి ఉండాలని సూచించారు. సోషల్ మీడియాకు తగిన నియంత్రణ ఉండాలని, జర్నలిస్టులు నైతిక విలువలకు ప్రాధాన్యతనిస్తూ టెక్నాలజీలో అప్ గ్రేడ్ అవుతూ ఉండాలని ఆయన సూచించారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్ వేణుగోపాల నాయుడు మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజంలో సహృద్భావాన్ని, సామరస్యతను పెంపొందించే విధంగా పనిచేయాలన్నారు. కుల మత వర్గ విభేదాలు పెరుగుతున్న ప్రస్తుత కాలంలో సామాజిక ఐక్యత కోసం బ్రహ్మ కుమారీస్ అందిస్తున్న ఆధ్యాత్మిక సేవలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని చెప్పారు.

వ్యాపారి ఇంట్లో చోరీ

నగదు, ఆభరణాలు అపహరణ

హిమాయత్ నగర్, జూన్ 8: ఓ వ్యాపారి ఇంట్లో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం.. హైదర్‌గూడలోని ఆవంతినగర్ లో నివాసం ఉండే రామకృష్ణ వ్యాపారి గత నెల 25న టర్కీకి కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్రకు వెళ్లారు. అతడి తండ్రి వృద్ధుడు కావడంతో ఇంట్లోనే ఉంచి వెళ్లారు. 4వ అంతస్తులో ఉన్న ఇంట్లో బీరువాలో దాచిన రూ. 15 లక్షల నగదు, 57 లక్షల విలువైన బంగారు ఆభరణాలను గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఎత్తుకుని పారిపోయారు. టర్కీ నుంచి శనివారం సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత రామకృష్ణ బీరువా పగలగొట్టి ఉండటాన్ని గమనించాడు. అనుమానం వచ్చి బీరువాలో దాచిన విలువైన బంగారు ఆభరణాలు నగదును చూడగా కనిపించలేదు. ఆందోళన చెందినరామకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీ ఫుటేజ్ లను పరిశీలించగా ఇద్దరు వ్యక్తులు ఇంట్లోకి చొరబడినట్లు రికార్డ్ అయ్యింది. రామకృష్ణ ఫిర్యాదు మేరకు క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

మహిళల అక్రమ రవాణా గుట్టు రట్టు

నిందితుడు సత్యనారాయణ

శంషాబాద్ రూరల్, జూన్ 8: మహిళల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠా గుట్టును సైబరాబాద్ పోలీసులు రట్టు చేశారు. తప్పుడు ధ్రువపత్రాలతో గల్ఫ్‌దేశాలకు మహిళలను అక్రమంగా తరలిస్తుండగా గుర్తించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు బాధిత మహిళలు ఇచ్చిన వివరాల ప్రకారం పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఆదివారం ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన నిందితుడిని అరెస్టు చేశారు. ఆర్‌జీఐఏ అవుట్‌పోస్టు సీఐ బాలరాజు వివరాల ప్రకారం...పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలానికి చెందిన లంకపల్లి మేరి నాలుగు నెలల క్రితం అదే జిల్లాకు చెందిన ఆకుమర్తి సత్యనారాయణ అనే ఏజెంట్‌ను సంప్రదించి తనకు మస్కట్‌లో ఉద్యోగం ఇప్పించాలని కోరిం